క్లుప్తంగా

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అడ్డతీగల: మండలంలో ఎంపీడీవో కె.బాపన్నదొర ఆధ్వర్యంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇందులో కేంద్రం అమలుచేస్తున్న 24 రకాల పథకాలను వివరించారు. సర్పంచ్ చిట్టమ్మ, ఎల్లవరం పిహెచ్‌సి వైద్యాధికారిణి నాగప్రత్యూష,ఉపాధిహామీ ఏపీవో వణి కుమారి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు, డస్ట్‌బిన్‌ల పంపిణీ నేడు

కొయ్యూరు: అరకు ఎంపీ మాధవి సమకూర్చిన రూ.13.65లక్షల నిధులతో కొనుగోలు చేసిన వీధిలైట్లు, డస్ట్‌బిన్ తదితర పరికరాలను మంగళవారం ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ వారా నూకరాజు చేతుల మీదుగా సచివాలయ సిబ్బందికి అందజేస్తున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య సోమవారం తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ మాధవి కోరినట్టు మీడియా ఇన్‌చార్జి రామ్ తెలిపారు.

వైఎస్సార్ బీమా అందజేత



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ నూకరాజు

కొయ్యూరు: మండలంలోని చిట్టింపాడు పంచాయతీ గోపవరంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సెగ్గే రమణబాబు కుటుంబానికి మంజూరైన వైఎస్సార్ బీమా చెక్కును జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు సోమవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ బీమా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. ఎంపీటీసీ సభ్యుడు టి.అప్పారావు, సర్పంచ్ నూకాలమ్మ, కన్వీనర్ గాంధీ, నాయకులు రామ్మూర్తి, కిరణ్ బాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ముంచంగిపుట్టు: మండలంలోని నూతన విద్యుత్ స్తంభాలు, పలు చోట్ల లైన్‌ల మరమ్మతు నేపథ్యంలో మంగళ, బుధవారాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ జి.రాంబాబు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. మండలంలోని పలుచోట్ల పాత స్తంభాలు తొలగించడంతో పాటు రెండురోజులపాటు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిలుపుదల చేస్తామని, వినియోగదారులు అందరూ సహకరించాలని ఏఈ రాంబాబు కోరారు.

పంట నష్టంపై ఉన్నతాధికారులకు నివేదిక

కొయ్యూరు: పంట నష్టపోయిన రైతుల జాబితాను వ్యవసాయ సిబ్బంది తయారు చేస్తారని ఏవో ఉమాదేవి తెలిపారు. చీడిపాలెంలో సోమవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తుపానులో పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం అందజేస్తోందన్నారు. పంట నష్టంపై నివేదిక సిద్ధమైందని ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

గ్యాస్ స్టవ్‌లు పంపిణీ



స్టవ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి: స్థానిక కీర్తి ఉర్జాదేవి భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా 30 కుటుంబాలకు స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి సోమవారం ఉచిత గ్యాస్ స్టవ్‌లను అందజేశారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. మండల కన్వీనర్ రామకృష్ణ, సర్పంచ్ మురళీకృష్ణ, ఎంపీటీసీ గంగదుర్గ, కో–ఆప్షన్ మెంబర్ కామేష్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

సీలేరు: కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో సీలేరు ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. శివాలయంలో దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో సాయంత్రం ఆకాశదీపాన్ని వెలిగించి, దీపారాధన నిర్వహించారు.





చిత్రంలో ఉన్న ఈమె పేరు..వంతాల కృష్ణకుమారి, వంతాల గ్రామం. టీడీపీ ప్రభుత్వంలో కుల ధ్రువీకరణ పత్రం కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ నెల రోజుల పాటు తిరిగినా మంజూరు కాలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామ సచివాలయంలోనే దరఖాస్తు చేసుకొన్న ఒక రోజులోనే ఈమెకు కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు వచ్చాయి. దీంతో ఆమె సంతోషం వ్యక్తం చేసింది. ఈ వ్యవస్థను తీసుకొచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది.

సచివాలయాలు.. ప్రజా సేవాలయాలు



కోరాపల్లిలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి (ఫైల్)

గ్రామ స్వరాజ్యం సాధన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజా సేవాలయ్యాయి. ప్రజలకు అవసరమైన సమస్త సేవల నిలయంగా, ప్రజల సమస్యలు పరిష్కర వేదికగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సచివాలయాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య దిశగా నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనను తీసుకెళుతున్నారు. ప్రజల చెంతకే పాలన అందించాలని లక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ అనుకున్న లక్ష్యాలను సాధించటంతో ప్రజల మన్ననలు పొందుతుంది.



ధృవపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి

జి.మాడుగుల: రాష్ట్రంలో అమలవుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పలువురు ప్రశంసలు పొందుతుంది.గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో కుల, ఆదాయం, వంటి ధ్రువ పత్రాలు, అలాగే జనన, మరణ వంటి ధ్రువ పత్రాలు, ఇతర ధ్రువ పత్రాల కోసం వారాలు, నెలలు తరబడి వ్యయ ప్రయాసాలకు గురై చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావడంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో వెనువెంటనే ప్రజల సమస్యలు పరిష్కరించటానికి, గ్రామస్థాయి నుంచి పాలన అందించాలని సచివాలయ వ్యవస్థను అందుబాటులోనికి తీసుకువచ్చారు. సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ కార్యదర్శి, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి, వీఆర్వో, డిజిటల్ అసిస్టెంట్, ఏఎస్ఎం, సర్వేయర్, ఎడ్యుకేషన్, వెటనరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్,అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇలా 11మంది వివిధ శాఖలకు సంబంధించి సిబ్బంది నియమించి 156వివిధ సేవలు అమలు చేస్తున్నారు.

సేవలివీ

మండలంలోని కె కోడాపల్లి, జి.మాడుగుల–1, సింగర్బ, గడుతూరు, గెమ్మెలి, నుర్మతి, సొలభం–2 (గొందిపాడు), జి.మాడుగుల–2(సాడేక్), కోరాపల్లి, సొలభం, వంతాల సచివాలయాల భవనాలు పూర్తికావచ్చాయి. జగన్న అమ్మఒడి, జగన్న విద్యాదీవెన, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, అసరా, జనన, మరణ, కులధ్రువీకరణ పత్రాలు మంజూరు తదితర 156 సేవలు అమలవుతున్నాయి.



జి.మాడుగుల మండలం కె.కోడాపల్లిలో గ్రామ సచివాలయ భవనం

మండలం : జి.మాడుగుల	
పంచాయతీలు	17
సచివాలయాలు	18
గ్రామాలు	314,
జనాభా	65,800,
సచివాలయ సిబ్బంది	146 మంది
వలంటీర్లు	299 మంది
నిర్మాణాలు పూర్తయిన సచివాలయాలు	11
పురోగతిలో ఉన్నవి	7
ఒక్కో భవన నిర్మాణానికి నిధులు	రూ.40 లక్షలు
సచివాలయాల నిర్మాణానికి మంజూరు చేసిన నిధులు	రూ.7.2కోట్లు

సచివాలయ వ్యవస్థ బాగుంది



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసిన కొన్ని గంటల్లోనే ధ్రువీకరణ పత్రం అందింది.విద్యార్థులకు ఏ ఇతర సమస్యలైనా వలంటీర్, సచివాలయానికి వెళ్లి సిబ్బందికి తెలియజేస్తే పరిష్కారమవుతుంది.

– రాణి, జి.మాడుగుల గ్రామం

సులభతరంగా పనులు



సచివాలయాలు ద్వారా అన్ని సేవలు అందుతున్నాయి. సర్టిఫికెట్లతో పాటు 1–బీలు, అడంగల్ వంటి పత్రాల కోసం కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పనిలేదు. గ్రామ సచివాలయంలోనే ధ్రువీకరణ పత్రాలు మంజూరవుతున్నాయి.

రాజుబాబు, గడుతూరు గ్రామం, జి.మాడుగుల

సత్వర సేవలు



గ్రామ సచివాయలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని ధ్రువీకరణ పత్రాలు సకాలంలో సిబ్బంది అందిస్తున్నారు. కార్యాలయాకు వచ్చే పని లేకుండా నేరుగా గ్రామ సచివాలయాలు ద్వారానే అన్నిసేవలు ప్రజలు పొందుతున్నారు.

లోహిత్‌జయసాగర్, ఎంపీడీవో. జి.మాడుగుల

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం



ఇరడాపల్లిలో పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న నాయకులు



వంజరిలో సంక్షేమ పథకాలు బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



హుకుంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం

పాడేరు రూరల్: జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోంది. గ్రామాల్లో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను, ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు.

జి.మాడుగుల: మండలంలోని వంజరి–2 గ్రామ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దుతు తెలిపి జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కన్వీనర్ కళ్యాణం, ఎంపీటీసీ సభ్యులు మధు, చిన్నారావు, సర్పంచ్ రవనీ తదితరలు పాల్గొన్నారు.

పాడేరు : మండలంలోని ఇరడాపల్లిలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు అశ్విజ, రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సర్పంచ్ బసవన్నదొర, ఎంపీటీసీ సభ్యులు నర్సింహమూర్తి, రామకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు చిట్టిబాబు, దశమూర్తి, లింగమూర్తి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: పెదబిడ్డలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.స్వామి, సర్పంచ్ సన్యాసిరావు, కన్వీనర్ గంగరాజు, నాయకులు సూర్యనారాయణ, రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: సుజనకోటలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, నాయకుడు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: సంతారిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, సర్పంచ్ అప్పలనాయుడు, నాయకులు రామకృష్ణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, మండల పార్టీ అధ్యక్షుడు రవి, సర్పంచ్‌లు మహేశ్వరి,రవి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: కొండగోకిరిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, వైస్ ఎంపీపీ వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, కన్వీనర్ సుధాకర్, సర్పంచ్‌లు, ముసిలినాయుడు, శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు మల్లేశ్వరి, నాయకులు గంగాధర్, సావిత్రి, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, నాయకులు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: గుండాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు ఆదినారాయణ, సీతాలక్ష్మి, ఉప సర్పంచ్ శశికుమార్, కన్వీనర్లు రేవతి, జయచంద్రారెడ్డి, నర్సింహరావు, సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



టి.కోరుకొండలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూషదేవి



కొండగోకిరిలో పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ నూకరాజు, నాయకులు



ఎటపాకలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



సుజనకోటలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్



పెదబిడ్డలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు స్వామి



అన్నవరంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరాజు

టీడీపీకి గుణపాఠం తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామస్తులు

చింతపల్లి రూరల్: మండలంలోని బెన్నవరంలో ఆదివారం జరిగిన బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీలో 100 మంది చేరినట్టు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రకటించడం హాస్యాస్పందగా ఉందని వైఎస్సార్‌సీపీ బెన్నవరం కన్వీనర్ వంతల శ్రీను, గ్రామస్తులు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఇలా తప్పుడు ప్రకటనలు చేయడం తగదన్నారు. పట్టుమని పది మంది కూడా రాని కార్యక్రమంలో వంద మంది పార్టీలో చేరారని చెప్పడం సరికాదని చెప్పారు. గిరిజనులంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కూడా టీడీపీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బచ్చలి బొజ్జన్నదొర, గెమ్మెలి రమణ, కొర్ర అప్పారావు, లింగేష్, చిన్నారావు, రాంబాబు, సాంబశివరావు, గోవింద్, నాగేశ్వరరావు, సత్తిబాబు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి



కొయ్యూరులో క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ రమేష్, ఎంపీడీవో, నాయకులు



చింతపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి



రాజవొమ్మంగిలో క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి, నాయకులు



వై.రామవరంలో సచివాలయ సిబ్బందికి స్పోర్ట్స్ కిట్‌లు అందజేస్తున్న ఆనందరావు, నాయకులు

కొయ్యూరు/చింతపల్లి రూరల్/రాజవొమ్మంగి/వై.రామవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అధికారులు పిలుపునిచ్చారు. కొయ్యూరు, చింతపల్లి, రాజవొమ్మంగి, వై.రామవరం ప్రాంతాల్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో సచివాలయ సిబ్బందికి క్రీడా కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఆటల పోటీల్లో పాల్గొని క్రీడాకారులు తమ సత్తాను చాటాలన్నారు. పోటీలు ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్నాయని, పాల్గొనదలిచే క్రీడాకారులు సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపీపీలు బడుగు రమేష్, కోరాబు అనూషదేవి, గోము వెంకటలక్ష్మి, కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యులు బాలయ్య, వెంకటలక్ష్మి, ఎంపీడీవోలు లాలం సీతయ్య, ఆశాజ్యోతి, యాదగిరీశ్వరరావు, ఎంఈవోలు రాంబాబు, ప్రసాద్, సూరయ్యరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గంగదుర్గ, సుబ్బలక్ష్మి, కన్వీనర్ రామకృష్ణ, సర్పంచ్ నూకరాజులు, ఏటీడబ్ల్యూవో జగనాగలక్ష్మి, వైస్ ఎంపీపీలు వెంగళరావు, విశ్వమ్మ, కో–అప్షన్ సభ్యులు నాజర్‌వలీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

రంపచోడవరం/అడ్డతీగల/వై.రామవరం/: రంప చోడవరం, అడ్డతీగల, వై.రామవరం ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ వలంటీర్ల కు రిఫ్రెషర్ శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సిబ్బంది, వలంటీర్ల విధి విధానాలపై అధికారులు అవగాహన కల్పించారు, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను తప్పనిసరిగా అందించడం, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందించడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి సచివాలయంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత సచివాలయం సిబ్బందిపై ఉందని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవోలు హరికృష్ణ, కె.బాపన్నదొర, ఈవోపీఆర్డీ చిన్నబాబు, డి.శివకుమార్, ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, కార్యదర్శులు మధుసూదనరాజు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు ప్రసన్నకుమార్

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల –1 లో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన సదస్సును వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు సోనియా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కోసం ఆరు హక్కులు కల్పించబడ్డాయని, ప్రతి ఒక్కరూ తెలుకొని, వాటి అమలు కోసం కృషి చేయాలన్నారు. దుకాణాల్లో కొనుగోలు చేసి ప్రతి వస్తువులకు బిల్లులు తీసుకోవాలని సూచించారు. హెచ్ఎం లక్ష్మీ, ముంచంగిపుట్టు, వినియోగదారుల సంఘ ప్రతినిధులు ప్రసాద్, శివప్రసాద్, మోహన్, పూర్ణ, నాగభూషణం, గాసిరాందొర, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

అరకులోయ రూరల్: సుంకరమెట్ట పంచాయతీ పరిధిలో బోయిగూడ, దొడగూడ గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరైన రెండు తాగునీటి బోరుపనులకు వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాసి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఎటపాక: మండల కేంద్రంలో ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని ఎంపీపీ కాక కామేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత తదితరులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. ఏవో రిబిన్ సుదర్శన్, ఎంపీటీసీ సభ్యులు వెంకట్రామిరెడ్డి, బాలకృష్ణ, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, అలివేలు, రేవతి, వెంకట్, శివబాబు, రాము, వీరాస్వామి, నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.